క్లుప్తంగా

డీఆర్డీవోకు సన్మానం

వేములవాడరూరల్: వేములవాడ రూరల్ తహసీల్దార్‌గా పనిచేసి పదోన్నతిపై డీఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన నక్క శ్రీనివాస్‌ను మండల బీజేపీ నాయకులు సన్మానించారు. కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం బాధ్యతలు చేపట్టిన ఆయనను వేములవాడ రూరల్ బీజేపీ అధ్యక్షుడు జక్కుల తిరుపతి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు గొల్లపల్లి వెంకటేశ్, ఓబీసీ మండల ఉపాధ్యక్షుడు ఏడు మ్యాకల మధుకర్ మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

ఎల్లారెడ్డిపేట: 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని గ్రామైఖ్య సంఘాల సభ్యులు ప్రజలను కోరారు. మండలంలోని రాజన్నపేట, ఎల్లారెడ్డిపేట, రాచర్ల బొప్పాపూర్‌లో ఓటుహక్కుపై అవగాహన కల్పించారు. ఓటు వినియోగంపై మహిళలకు ముగ్గుల ద్వారా అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో త్రివేణి, వెన్నెల, సూర్య గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

పుస్తెమెట్టెల అందజేత

ముస్తాబాద్: మండలంలోని మద్దికుంటకు చెందిన శ్యాగల గంగవ్వ, రాజయ్య కొన్నేళ్ల క్రితం మృతిచెందారు. వారి కూతురు శ్యాగల వెంకటలక్ష్మి వివాహం ఈనెల 3న జరగనుంది. అనాథ యువతి వివాహానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లగిశెట్టి శ్రీనివాస్ పుస్తె,మెట్టెలు, పట్టుచీరెను అందజేశారు. ఇక్కడ బీజేపీ మండల అధ్యక్షుడు కార్తీక్‌రెడ్డి, నాయకులు తిరుపతి, రమేశ్, అనిల్, గోపి, శ్రీకాంత్,రాజు, నరేశ్, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని బండలింగంపల్లికి చెందిన రామోజీ రాజేశం ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. బండలింగంపల్లి మిత్ర బృందం శనివారం బాధిత కుటుంబానికి రూ.30 వేలు ఆర్థికసాయంగా అందజేశారు. సర్పంచ్ వాణి, మాజీ ఎంపీటీసీలు దేవరాజు, పర్శరాంరెడ్డి, స్వామి తదితరులున్నారు.

క్రీడల్లో రాణించాలి

వేములవాడఅర్బన్: బోయినపల్లి మండలంలోని విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు గ్రామానికి చెందిన కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఏనుగుల కనుకయ్య శనివారం క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అన్ని క్రీడారంగాల్లో రాణించాలన్నారు. ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, వార్డుసభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్‌పాస్‌ల పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలో నివాసముంటున్న 70 మంది వికలాంగులకు ఉపసర్పంచ్ రజిత శనివారం బస్‌పాస్‌లను అందజేశారు. వికలాంగులు 50 శాతం డిస్కౌంట్‌తో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో ప్రయాణించవచ్చని సిరిసిల్ల డిపో సూపర్‌వైజర్ మల్లేశ్ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి దేవరాజు, మాజీ ఎంపీటీసీ బాల్‌రాజ్ యాదవ్, నాయకులు బాబు, రేసు తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట: మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన వెలిశాల కిష్టస్వామికి బీసీబంధు పథకంలో రూ. లక్ష మంజూరు కాగా దుగోడ మిషన్ ఏర్పాటు చేశాడు. శనివారం సర్పంచ్ అరుణ, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేవయ్య యూనిట్‌ను ప్రారంభించారు. బీసీ బంధును సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య, బీఆర్‌ఎస్ నాయకులు రాజు, తాళ్లపెల్లి శ్రీకాంత్, పొన్నం పర్శరాములుగౌడ్, గోపాల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

వీర్నపల్లి: మండలంలోని బావుసింగ్ నాయక్ తండాకు చెందిన రామవత్ విఠల్ అనే రైతుకు చెందిన ఎద్దు విద్యుత్‌షాక్‌తో మృతిచెందింది. రోజు లాగానే బంజేరు గ్రామశివారులో అడవిలోకి మేతకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో విద్యుత్‌షాక్ తగిలి చనిపోయినట్లు స్థానికులు తెలిపారు. ఎద్దు విలువ సుమారు రూ.35 వేలు ఉంటుందని బాధిత రైతు వాపోయాడు.

గంజాయి పట్టివేత

వేములవాడఅర్బన్: బోయినపల్లి మండలం నర్సింగాపూర్ స్టేజీ వద్ద గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు వేములవాడ రూరల్ సీఐ కృష్ణకుమార్, బోయినపల్లి ఎస్సై మహేందర్ తెలిపారు. జార్ఖండ్‌కు చెందిన రాకేశ్, బావుపేట తమిళకాలనీకి చెందిన రాజు కుమార్ అలియాస్ తలా వీరిద్దరు కలిసి వేములవాడ నుంచి 350 గ్రాముల గంజాయి, నాలుగు గంజాయి మొక్కలను తీసుకువెళ్తుండగా నర్సింగాపూర్ స్టేజీ వద్ద పోలీసుల తనిఖీల్లో పట్టుబడినట్లు పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

సిరిసిల్లక్రైం: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఉన్న ఫుట్‌పాత్‌పై గుర్తుతెలియని వ్యక్తి శనివారం మృతిచెందినట్లు సిరిసిల్లటౌన్ సీఐ ఉపేందర్ తెలిపారు. మృతుడి వయస్సు దాదాపు 60 ఏళ్లు ఉంటాయని, ముక్కుపై పుట్టుమచ్చ ఉందని తెలిపారు. మృతుడు నీలిరంగు షర్ట్, ఆకుపచ్చ నలుపు రంగు డబ్బాలు గల లుంగీ ధరించి ఉన్నట్లు వివరించారు. ఆచూకీ తెలిస్తే 87126 56366 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఫిట్‌నెస్ కోసం కసరత్తు

- వ్యాయామంతో అందమైన శరీరాకృతి
- జిమ్‌లకు పరుగెడుతున్న యువత
- సిక్స్‌ప్యాక్, ఎయిట్ ప్యాక్‌పై పెరుగుతున్న క్రేజీ



సిరిసిల్లఅర్బన్: ఆరోగ్యంగా ఉంటేనే ఏ పనైనా చేయగలుగుతాం. ప్రస్తుత కాలంలో యువకులు ఆరోగ్యంతో పాటు శరీరాకృతిని అందంగా మలుచుకునేందుకు నిరంతరం కసరత్తులు చేస్తున్నారు. బీపీ, షుగర్, ఉబకాయం, గుండె తదితర జబ్బుల నియంత్రణకు వ్యాయామం చేస్తున్నారు. మహిళలు శరీరాకృతిని అందంగా మలుచుకునేందుకు కసరత్తులు చేస్తుంటే యువకులు సిక్స్ ప్యాక్, ఎయిట్ ప్యాక్, శరీర దారుఢ్యం కోసం ఆరాటడుతున్నారు. ఉదయం సాయంత్రం కసరత్తులు చేస్తూ ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు. యువత ఉత్సాహానికి అనుగుణంగా పట్టణంలో అధునాతనమైన పరికరాలతో కూడిన జిమ్ సెంటర్లు పట్టణంలో వెలిశాయి.

ఒక్కో పరికరం ఒక్కో ఉపయోగం



శరీరంలోని ఒక్కో అవయవానికి ఒక్కో వ్యాయామం ఉంటుంది. ఇందుకు జిమ్‌లో ఎన్నో పరికరాలు ఉన్నాయి. ట్రెడ్‌మిల్ ఇది అందరికీ ఉపయోగపడే సాధనం. దీనిపై వాకింగ్, జాగింగ్ వంటివి చేయడం ద్వారా కేలరీలు తగ్గుతాయి. సిక్స్ ప్యాక్, ఎయిట్ ప్యాక్స్ కోసం యువకులు బటర్‌ఫ్లై, బ్రెంచ్‌ప్రెస్, సీట్ అండర్ చెస్ట్, షోల్డర్ ప్రెస్, తదితర ఎక్సర్‌సైజులు చేస్తున్నారు. కేబుల్ క్రాస్, క్రాస్ ట్రైనర్‌తో బరువు తగ్గడం, సైక్లింగ్ వంటి పరికరాలు ఉన్నాయి.

ఒత్తిడి తగ్గాలన్నా..

తిండి కలిగితే కండ కలదోయ్...కండ కలవాడే మనిషోయ్ అన్న నానుడి అందరికీ తెలిసిందే. ఫిట్‌నెస్‌తోపాటు ఒత్తిడి తగ్గడం, మానసింగా ధృడత్వం కోసం వ్యాయామం తప్పనిసరిగా మారింది. రోజు వ్యాయామాన్ని యువకులు అలవాటుగా మార్చుకొని తమకు తగ్గట్టుగా శరీరాకృతిని తయారు చేసుకుంటున్నారు.

జిమ్ కసరత్తుతో లాభాలు

రోజు వ్యాయామం చేయడం వల్ల బరువు తగ్గడంతో పాటు కండరాలు మరింత ధృడంగా మారుతాయి. రక్త ప్రసరణ మెరుగుపడడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. వ్యాయామంతో గుండె సంబంధిత వ్యాధి ఇతర రోగాలు దరిచేరవు.

ఆరోగ్యంగా ఉండేందుకే



ఫిట్‌నెస్ కోసం రోజు వాకింగ్ చేసిన తర్వాత జిమ్‌కు వెళ్తున్నా. వ్యాయామం చేస్తున్నప్పటి నుంచి ఎలాంటి అనారోగ్య సమస్యలు లేవు. మానసిక ధృడత్వంతో పాటు ఆరోగ్యంగా ఉంటున్నాను.

– శ్రీనివాస్, సిరిసిల్ల

రోజు వ్యాయామం చేస్తా



కొన్నేళ్ల నుంచి క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నా. శరీరాకృతి కోసం రోజు జిమ్‌కు వెళ్తున్నా. బరువును నియంత్రించాలన్నా, కండరాలు ధృఢంగా మారాలన్నా వ్యాయామం దోహదపడుతుంది. రోజు ఉదయం, సాయంత్రం వేళ జిమ్‌కు వచ్చి కసరత్తులు చేస్తున్నా.

– రాజశేఖర్, ఆర్మీ ఉద్యోగి, సిరిసిల్ల

ఆసక్తి కనబరుస్తున్నారు



ప్రస్తుతం రోజురోజుకూ జిమ్‌కు వచ్చే వారి సంఖ్య పెరుగుతోంది. ప్రతి ఒక్కరూ శరీరాకృతిపై శ్రద్ధ తీసుకుంటున్నారు. అధునాతన పరికరాలు అందుబాటులో ఉన్నా యి. అంతేగాక అనుభవం గల శిక్షకులతో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. మహిళలు సైతం వ్యాయామం చేసేందుకు జిమ్‌కు వస్తున్నారు.

– షాన్, జిమ్ ట్రైనర్, సిరిసిల్ల

‘వైఎస్సార్’ ఆశయ సాధనకు కృషిచేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్



తంగళ్లపల్లిలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఎల్లారెడ్డిపేట (సిరిసిల్ల): దివంగత ముఖ్యమంత్రి వైస్సార్ ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కే గౌస్ అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, అభయ హస్తం పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాయన్నారు. జిల్లా కార్యదర్శులు లింగంగౌడ్, గిరిధర్ రెడ్డి, దొమ్మాటి నర్సయ్య, నాయకులు బా బు, రాజునాయక్, శ్రీనివాసచారి, కిషన్ చారి, పోచయ్య, రాములు, రాజేందర్, భరత్, నాగరాజు, రఫీ, రాజు, జుబేర్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో..

ఇల్లంతకుంట: వైఎస్సార్ వర్ధంతిని మండలకేంద్రంలో కాంగ్రెస్ నాయకులు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవరెడ్డి, వినయ్, పసుల వెంకటి, రాజేందర్ రెడ్డి, తదితరులున్నారు.

ప్రజల నాయకుడు వైఎస్సార్

తంగళ్లపల్లి(సిరిసిల్ల): వైఎస్సార్ ప్రజా నాయకుడని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జాలగం ప్రవీణ్ టోని అన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కొవ్వొత్తులతో నివాళి అర్పించారు. కాంగ్రెస్ నాయకులు లింగాల భూపతి, మోర లక్ష్మీరాజం, పట్టణ అధ్యక్షుడు నేరెళ్ల నర్సింగం గౌడ్, పొన్నాల పరశురాం, ఇటికల మహేందర్, కావటి మల్లేశం, నాగరాజు, శ్రీకాంత్ గౌడ్, వేల్పుల సాయి, మునిగెల రాజు, ప్రతాపరెడ్డి, ఆరెపల్లి బాలు, చిలుక శ్రీను, ఎండీ.సలీం, ద్యారంగుల రాజు, అభినయ్ గౌడ్, గుగ్గిళ్ల భరత్, అలువాల మల్లేశం, గోగు తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్‌లో..

ముస్తాబాద్: బడుగు, బలహీనవర్గాల ప్రగతి ప్రదాత వైఎస్సార్ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలల వేసి నివాళి అర్పించారు. బాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆ రోగ్యశ్రీ, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ఎన్నో పథకాలతో పేదల పెన్నిధిగా వైఎస్సార్ ప్ర జల గుండెల్లో నిలిచారన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, ఎస్సీసెల్ జిల్లా కన్వీనర్ రమేశ్, తలారి నర్సింలు, గోవర్ధన్, శీల ప్రశాంత్, కొండయ్య, నవీన్, బాల య్య, రాంరెడ్డి, సత్యం గౌడ్, బాల్‌రెడ్డి, నరేశ్, భాను, అంజనేయులు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లిలో..

వీర్నపల్లి: వీర్నపల్లిలో మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు హరిలాల్‌తో కలిసి వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మహిళా అధ్యక్షురాలు జోగుల మంజుల, మండల నాయకులు తుడుము రవీందర్, కాంతయ్య, రాజు యాదవ్, శ్రీనివాస్, చంద్రమౌళి, మదన్, తదతరులు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్సార్..

చందుర్తి : పేదల పెన్నిధి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పులి సత్తయ్య కొనియాడారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అ ర్పించారు. ఇక్కడ నాయకులు ప్రసాద్, కార్యకర్తలు హసీన్, ఇమ్రాన్, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేటలో..

కోనరావుపేట: మండలకేంద్రంలో యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగండ్ల భూమేశ్ ఆధ్వర్యంలో వైఎస్ వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జిల్లా నా యకులు చందనగిరి గోపాల్, రాస రవీందర్‌రెడ్డి, నిత్యానందం, బీసీసెల్ మండలాధ్యక్షుడు మంగిలిపల్లి శంకర్, నాయకులు లింబయ్య, బక్కయ్య, వెంకటేశ్, మనోహర్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో..

రుద్రంగి: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేద ప్రజలకు విద్యా, వైద్యం ఉచితంగా అందించిన ఘనత వైఎస్సార్‌దేనన్నారు. డీసీసీ కార్యదర్శి చెలుకల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



ఇల్లంతకుంటలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న కాంగ్రెస్ నాయకులు



ముస్తాబాద్‌లో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



రుద్రంగిలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వీర్నపల్లిలో చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



ఎల్లారెడ్డిపేటలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు



కోనరావుపేటలో చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు



చందుర్తిలో..

క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం



ముస్తాబాద్ : క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎంపీపీ శరత్‌రావు



వేములవాడ అర్బన్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ముస్తాబాద్: గ్రామీణ క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఎంపీపీ జనగామ శరత్‌రావు అన్నారు. మండలంలోని నామాపూర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడలు శనివారం ముగిశాయి. బహుమతులను ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ రాజమల్లు స్పాన్సర్ చేయగా, ఎంపీపీ చేతుల మీదుగా అందజేశారు. బాలుర అండర్ – 17 వాలీబాల్‌లో విజేతగా నామాపూర్, రన్నర్‌గా ముస్తాబాద్ గురుకుల, అండర్ –14 విన్నర్ గురుకుల, రన్నర్‌గా ఆవునూర్, ఖోఖో అండర్–17 గురుకుల, రన్నర్ జెడ్పీహెచ్‌ఎస్ బాలికలు, అండర్–14 గురుకుల, రన్నర్ నామాపూర్, కబడ్డీ అండర్ 17, 14 గురుకుల, రన్నర్‌లుగా నామాపూర్, పోతుగల్ పాఠశాలల జట్లు నిలిచాయి. విజేతలకు బహుమతులను అందజేసి, ప్రతిభ చాటిన వారిని జిల్లా జట్టుకు ఎంపికచేశారు. జెడ్పీటీసీ న ర్సయ్య, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ అ క్కరాజు శ్రీనివాస్, సర్పంచ్ విజయ, ఎంపీటీసీ లలిత, ఉప సర్పంచ్ తిరుపతి, హెచ్‌ఎం సమ్మయ్య, ఎస్‌జీఎఫ్ కన్వీనర్ బుచ్చిరెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

వేములవాడ అర్బన్: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జెడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లిలోని శాంతినగర్ నిర్మల పాఠశాలలో రెండ్రోజులుగా జరిగిన క్రీడాపోటీల ముగింపులో భాగంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్‌రావు, వైస్ ఎంపీపీ రవిచందర్‌రావు, పీడీ హమీద్, నాయకులు నీలం శేఖర్, బూర బాబు తదితరులున్నారు.

ముగిసిన ఎస్జీఎఫ్ క్రీడాపోటీలు

కోనరావుపేట: మండలంలోని కనగర్తి ఉన్నత పాఠశాలలో ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు ముగిశాయి. అండర్–14, అండర్–17లో బాలబాలికలకు వేర్వేరుగా ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్, పలు క్రీడాపోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన జట్లకు సర్పంచ్ అనుపాటి భారతి–బాపురెడ్డి దంపతులు జ్ఞాపికలు అందజేశారు. సర్పంచ్ భారతి, ఉపసర్పంచ్ దేవరాజు, కార్యదర్శి కవిత, ఇన్‌చార్జి హెచ్‌ఎం రాధాకిషన్, ఎస్‌ఎంసీ చైర్మన్ భూమయ్య, జిల్లా యువజన, క్రీడాధికారి అజ్మీరా రాందాసు, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్, పీఈటీలు మొయినొద్దీన్, అజయ్, సతీశ్, సమన్వయ కర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్



బీమాచెక్కు అందజేస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: కార్యకర్తలకు బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారి సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు జెడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి అన్నారు. మండలంలోని రాచర్ల గొల్లపల్లికి చెందిన అందె నడిపి పోశయ్య అనే కార్యకర్త ప్రమాదవశాత్తు మృతిచెందగా బాధిత కుటుంబ సభ్యులకు శనివారం పార్టీ నుంచి మంజూరైన రూ.2 లక్షల బీమాచెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్యకర్తలు పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలన్నారు. మంత్రి కేటీఆర్ నాయకత్వంలో రానున్న ఎన్నికల్లో అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పిల్లి రేణుక, ఏఎంసీ చైర్మన్ ఎలుసాని మోహన్‌కుమార్, నాయకులు రమేశ్‌గౌడ్, ఆంజనేయులు గౌడ్, దేవారెడ్డి, కృష్ణారెడ్డి, మురళిగౌడ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు వరం ‘సీఎం సహాయనిధి’



చెక్కులు అందజేస్తున్న ఎంపీపీ మానస

తంగళ్లపల్లి: సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని ఎంపీపీ పడిగెల మానస అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పది మంది లబ్ధిదారులకు రూ.2.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం అందుతోందన్నారు. సర్పంచ్ అంకారపు అనిత, బీఆర్‌ఎస్ టౌన్ అధ్యక్షుడు బండి జగన్, మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, ఉపసర్పంచ్ తిరుపతి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రమణా రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ రోజా, మహిళా నాయకురాలు సంధ్యారాణి, జాగృతి అధ్యక్షుడు రామాగౌడ్, మైనార్టీ అధ్యక్షుడు హమీద్, వార్డుసభ్యులు క్యారం జగత్, లక్ష్మారెడ్డి, పరుశరాములు, బీఆర్‌ఎస్ నాయకులు నేరెళ్ల అనిల్, ఎగుర్ల కనకరాజు, అంకారపు మహేశ్, భిక్షపతి, వెంగళ రమేశ్, భానుమూర్తి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లగొల్లపల్లి, వెంకటాపూర్, దుమాలలో గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను సర్పంచ్‌లు పాశం సరోజన, కోల అంజమ్మ, కదిరె రజిత పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఆపద సమయంలో సీఎం సహాయనిధి ఎంతోగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు మామిండ్ల తిరుపతిబాబు, కొత్తపల్లి పద్మ, ల్యాగల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నర్సింలు, శ్రీనివాస్, రమేశ్, హన్మంతు, తదితరులు పాల్గొన్నారు.

అక్కరాజు శ్రీనివాస్‌కు సన్మానం



సన్మానిస్తున్న నాయకులు

ముస్తాబాద్: బీసీ వెనుకబడిన వర్గాల నాయకుడిగా అక్కరాజు శ్రీనివాస్ పని చేస్తున్నారని వివిధ సామాజికవర్గాల నాయకులు పేర్కొన్నారు. మండలంలోని పోతుగల్‌లో ఏఎంసీ చైర్మన్‌గా నియామకమైన అక్కరాజు శ్రీనివాస్‌ను పలు కులసంఘాలు రైతు వేదికలో శనివారం ఘనంగా సన్మానించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజక సంఘాల రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎంపీపీగా ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలతో మమేకమయ్యారని, ఆయన మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ గౌతం రావు, ఉపసర్పంచ్ మంజుల, ఎంపీటీసీ బాలకిషన్, మున్నూరు కాపు, ముదిరాజ్, రజక, మేర, పద్మశాలీ, గౌడ, గంగపుత్ర, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

‘సాయి శ్రీ’ లో ఘనంగా సంస్కృత భాషా దినోత్సవం

సిరిసిల్లఅర్బన్: పట్టణంలోని సాయిశ్రీ జూనియర్ కళాశాలలో సంస్కృత వారోత్సవాల్లో భాగంగా సంస్కృత ఉపన్యాసం సంఘం ఉమ్మడి కరీంనగర్ ఆధ్వర్యంలో సంస్కృత భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన పలువురు వక్తలు సంస్కృత భాష గొప్పతనం గురించి వివరించారు. కార్యక్రమంలో సంస్కృత ఉపన్యాస సంఘం జిల్లా అధ్యక్షుడు అల్లాడి చంద్రశేఖర్, హిందూ సాంస్కృతిక శాఖ జిల్లా అధ్యక్షుడు పత్తిపాక సురేశ్, ఆవుల మల్లారెడ్డి, కళాశాల కరస్పాండెంట్ శ్రీని వాస్, తిరుపతి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

వీర్నపల్లి: సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చే యాలని సీఆర్పీ మండల అధ్యక్షుడు మల్లారపు మహేందర్ అ న్నారు. ఈ మేరకు మండలకేంద్రంలో తహసీల్దార్ ఉమారా ణి కి వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కారం కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతామన్నారు.